# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 మంగళవారం 04మార్చి2025

DIGITAL EDITION


# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమరయ్య, శ్రీపాల్ రెడ్డి విజయం..




ప్రజా గొంతుక డెస్క్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీకి జరిగిన ఎన్నికల్లో మల్క కొమరయ్య గెలుపొందారు. ఈ ఎన్నికల్లో మల్క కొమరయ్యను బీజేపీ బలపరిచిందిమొదటి ప్రాధాన్యత ఓట్లతోనే మల్క కొమరయ్య గెలుపొందారు. 24వేల 144 ఓట్ల లెక్కింపులో మల్క కొమరయ్య 12వేల 959 ఓట్లు దక్కించుకున్నారు.నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. యూటీఎఫ్ బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిపై ఆయన గెలుపొందారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు.ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. కౌంటింగ్ ఉత్కంఠభరితంగా సాగింది. మధ్యాహ్నం 12 గంటల వరకు బ్యాలెట్ పత్రాలను బండిల్ కట్టే ప్రక్రియ కొనసాగింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగింది. 11వేల 821ని గెలుపు కోటాగా నిర్ణయించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికీ కూడా మెజార్టీ రాలేదు. దాంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేశారు.వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మొత్తం 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఒక్కొక్కరిని ఎలిమినేట్ చేసుకుంటూ వచ్చారు. చివరికి పులి సర్వోత్తం రెడ్డి, హర్షవర్దన్ రెడ్డి, సుందర్ రాజు ఎలిమినేట్ అవుతూ వచ్చారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రెండో స్థానంలో ఉన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించారు. నర్సిరెడ్డి తన ఓటమిని అంగీకరించి కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగారు. ఆరేళ్లుగా తనకు అవకాశం ఇచ్చారని, ఉపాధ్యాయుల తీర్పును గౌరవిస్తున్నట్లు చెప్పారు.ఉదయం నుంచి కూడా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ.. ఐదుగురి మధ్య తీవ్రమైన పోటీ నడిచింది. ఒకవైపు బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి.. పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్టీయూ బలపరిచిన హర్షవర్దన్ రెడ్డి, సుందర్ రాజు, పూల రవీందర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి(సిట్టింగ్ ఎమ్మెల్సీ).. వీరి మధ్య ఉత్కంఠభరితమైన పోటీ నడిచింది.

# బేగంపేట నుంచి కమర్షియల్ విమానాలు

ప్రజా గొంతుక డెస్క్ బేగంపేట విమానాశ్రయం నుం చి త్వరలోనే కమర్షియల్ విమానాల రాక పోకలు ప్రారంభం కానున్నాయి.దీంతోపాటు డొమెస్టిక్ సేవలను కూడా ఇక్కడ పు నరుద్ధరిస్తే శంషాబాద్ ఎయిర్‌పోర్టుపై కొంతమేర ఒత్తిడి తగ్గుతుందని కేంద్ర విమానయాన సంస్థ భావిస్తున్నట్టుగా తెలిసిం ది. 1930లో నిజాం హయాంలో నిర్మించిన బేగంపేట విమానాశ్రయం ప్రస్తుతం వైమానిక దళ స్టేషన్‌గా సేవలందిస్తోంది. 2008లో మార్చి 23న శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభమైన తర్వాత ఇక్కడి నుంచి విమా న సర్వీసులు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఇక్కడి నుంచి వీఐపి లు ప్రయాణించే విమానాలు, ప్రైవేటు ఫ్లైట్ల ల్యాండింగ్‌కు ఇక్క డ అనుమతి ఉంది. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రులు హైదరాబాద్ పర్యటనకు వస్తే ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.'




# 3 రాజధానులపై వైసిపి యూటర్న్...

ప్రజా గొంతుక డెస్క్ 3 రాజధానుల ప్రతిపాదనపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. గతంలో అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నం, అమరావతి, కర్నూలును రాజధానులుగా ప్రకటించేందుకు ప్రయత్నించింది.దీనిపై తీవ్ర రాజకీయ దుమారం రేగినప్పటికీ, చివరికి 3 రాజధానుల నిర్ణయం కార్యరూపం దాల్చలేదు. తాజాగా, ఈ అంశంపై మంత్రివర్గ సభ్యుడు బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలు కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి.వైసీపీ 3 రాజధానుల విషయంలో తన వైఖరిని మారుస్తుందా?రాజధాని అంశంపై వైసీపీ కొత్త వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. '3 రాజధానుల అంశం అప్పటి మాట. ప్రస్తుతం పార్టీ విధానం ఏంటో చర్చించుకొని నిర్ణయం చెప్తాం' అంటూ బొత్స వ్యాఖ్యానించారు. దీంతో వైసీపీ 3 రాజధానుల విషయంలో తన వైఖరిని మారుస్తుందా? లేదా ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త నిర్ణయం తీసుకోనుందా? అనే ప్రశ్నలు మొదలయ్యాయి.

# అడవిబాట పట్టిన ప్రధాని

ప్రజా గొంతుక డెస్క్ గుజరాత్‌లో మోదీ అభయారణ్యంలో తిరుగుతున్నాడు. సింహాలు, జింకలను ఫొటోలు తీస్తూ పచ్చని అడవి అందాలను ఆస్వాదిస్తున్నాడు. గుజరాత్ జునాగఢ్‌లోని గిర్ వన్యప్రాణుల అభయారణ్యంలో సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లయన్ సఫారీకి వెళ్లారు.ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఆయన గిర్ నేషనల్ పార్క్‌ను సందర్శించారు. ఆయనతో పాటు కొంతమంది మంత్రులు, అటవీ శాఖ సీనియర్ అధికారులతో కలిసి జీప్ సఫారీ చేశారు. సింహాలు, జింకలు, వన్యప్రాణులను ఫొటోలు తీస్తూ అడవి అంతా కలియ తిరిగారు.భూమిపై నున్న అద్భుతమైన జీవవైవిధ్యాన్ని రక్షించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ప్రపంచ మనుగడలో ప్రతి జాతి కీలక పాత్ర పోషిస్తుంది.ఎ రాబోయే తరాలకు వాటి భవిష్యత్తును కాపాడుకుందాం. వన్యప్రాణులను సంరక్షించడం, రక్షించడంలో భారతదేశం చేస్తున్న కృషికి మనం గర్విస్తున్నామని రాసి మోదీ జంగిల్ సఫారీ వీడియోను ట్యాగ్ చేశారు.



# ఓలా ఎలక్ట్రిక్‌లో 1000 మందిపై వేటు..!

ప్రజా గొంతుక డెస్క్ ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీదారు ఓలా ఎలక్ట్రిక్ మరోమారు ఉద్యోగులపై వేటుకు సిద్ధం అవుతోందని తెలుస్తోంది. ఈ దఫా 1,000 మంది సిబ్బందికి ఉద్వాసన పలుకనుందని బ్లూమ్బర్గ్ ఓ రిపోర్టో వెల్లడించింది.ఇందులో శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగులు ఉన్నారు.




ప్రొక్యూర్మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఉద్వాసనలు ఉన్నట్టు తెలుస్తోంది. గతేడాది నవంబర్లోనూ 500 మందిని రోడ్డున పడేసింది. కాగా..ఇటీవల కంపెనీకి నష్టాలు పెరగడంతో పొదుపు చర్యలకు దిగుతోంది. ఉద్వాసనలపై మళ్లీ వార్తలు రావడంతో ఆ కంపెనీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఓలా ఎలక్ట్రిక్ రూ.564 కోట్ల నికర నష్టాలను చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.376 కోట్ల నష్టాలతో పోల్చితే మరింత పెరిగాయి

# బిజీగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అనుమతి లేని లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయి.ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన వాటిలో ఇప్పటివరకు 25 లక్షల అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. అందులో 10 లక్షల వరకు చెరువులు, ప్రభుత్వ భూముల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 40 శాతానికి పైగా ప్లాట్లు ఇలా చెరువు, ప్రభుత్వ భూముల్లో ఉన్నట్లు సమాచారం.




# రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి భారీ ఒప్పందం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వ చొరవతో సింగరేణి వ్యాపార విస్తరణలో ముందడుగు వేసింది. నేడు రాజస్థాన్ విద్యుత్ శాఖతో 3100 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టులపై సింగరేణి చరిత్రాత్మక ఒప్పందం చేసుకోనుంది.రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఎం ఓ యు చేసుకోనున్నారు.



# వ్యాపారస్తుందలరు మున్సిపాలిటీ
## పన్ను చెల్లించి రశీదు పొందాలి

–కమిషనర్‌పురపాలక సంఘం హాలియా




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: మార్చి:03నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ వ్యాపారస్తులందరూ 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు మీ యొక్క వృత్తి వ్యాపార లైసెన్స్ ఫీజు తేదీ.31.3.2025 లోపు చెల్లించి రసీదు పొందగలరు లేనియెడల 25 శాతం పెనాల్టీతో చెల్లించవలసి వస్తుంది. కావున హలియ పట్టణ వ్యాపారస్తులు ముందస్తుగా చెల్లించి హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడగలరని తెలియజేయనైనది.

# అనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబాల చేయూత




(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: మిర్యాలగూడ: నల్లగొండ జిల్లా మార్చి:03

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ జానిపాష సుల్తానా దంపతులు మరియు కల్లూరి నవీన్ కుమార్ దంపతులు మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో మిర్యాలగూడ పట్టణంలో అనారోగ్యంతో భాదపడుతున్న ఏడు నిరుపేద కుటుంబాలకి బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మునిర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ అనారోగ్యంతో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి చేయూతగా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించేందుకు మానవత్వం తో స్పందించి మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో ఏడు కుటుంబాలకు బియ్యం కిరాణా సరుకులు కూరగాయలు అందించి వారి ఆశీస్సులు మనందరికీ ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు అమీర్‌అలీ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు లో నాకు స్పూర్తి ప్రధాత డా.మునిర్ అహ్మద్ షరిఫ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది సాటి మనిషికి సాయం చేయ్యాలనే సంకల్పం ఉన్న నా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో భవిష్యత్తు లో కూడ ఈ సేవ కార్యక్రమాలు కోనసాగేందుకూ నేను కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమం లో గౌస్ ఖాధర్ జమీర్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 3 : మెదక్ జిల్లా శివంపేట మండల్ పిల్లుట్ల గ్రామానికి చెందిన రెండు కుటుంబాలు మరణించిన విషయం తెలుసుకున్న బీసీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ గారు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. జోగు రాములు వారి మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే మన గ్రామానికి అపూర్వమైన సేవలందించి అందరి గుండెల్లో చిరుప్రాయంగా నిలిచిన రెడ్డిపల్లి రామవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, గుల్లయ్య గారి కిష్టయ్య, బోను లింగం, పిల్లి సత్తయ్య, బోను శ్రీనివాస్,కొత్తపల్లి నాగరాజు,బండారి శ్రీకాంత్,కానుకుంట కృష్ణ, మొనగారి మైసయ్య, ముంద్రాతి వెంకటేష్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చింతల వెంకటరామిరెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చి 3 :మెదక్ జిల్లా.శివంపేట మండలం, పోతులబొగుడ గ్రామానికి చెందిన చాకలి బాగమ్మ అకస్మాత్తుగా సోమవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 రూపాలు ఆర్థిక సహాయం తన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మంద ప్రవీణ్, డప్పు నర్సింలు, చాపల బిక్షపతి, కుమ్మరి నర్సింలు, పత్రాల స్వామి గౌడ్, గద్దె గణేష్, కొలిచెల్మే వెంకటేష్, గ్రామ ప్రజలు గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.




# ఘనంగా రంజాన్ నెల ప్రారంభం

ముక్రం జాహి మజీద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ ఉపవాస దీక్షలు....

ప్రజా గొంతు క న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణంలో ఆదివారం ఘనంగా రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైనట్లు ముస్లిం పెద్దలు ముక్రం జాహి మజీద్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అస్మతుల్లా ఉపాధ్యక్షుడు షేక్ జహంగీర్ తెలిపారు. ముస్లింలకు అత్యంత పవిత్ర ఖురాన్ గ్రంధం ఆవిర్భవించిన అత్యంత ప్రశస్త్యమైన మాసం రంజాన్ నెల రంజాన్ నెలవంక దర్శించుకుని ముప్పై రోజులపాటు కఠిన నియమాలతో రంజాన్ ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదర సోదరీమణులు ఉదయం 5 గంటల నుండి ఉపవాస దీక్షలో ఉండి పలుమార్లు మసీదులో ప్రార్థనలు నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు మసీదులలో ఇఫ్తార్ లో పాల్గొని విందు స్వీకరించారు. ఆదివారం మొదలుకొని మరల నెలవంక కనిపించేంతవరకు అనగా నెలరోజుల పాటు ఈ ఉపవాస దీక్షలు ఉంటాయని తెలిపారు. సాటివారిని పేదవారిని బాధల్లో ఉన్న బంధుమిత్రులను ఆదుకుని అండగా నిలవాలనే దాతృత్వ గుణాన్ని ఉద్బోధించిన అల్లాహ్ బోధనలు ఖురాన్ ద్వారా అందించిన మహమ్మద్ ప్రవక్త మార్గంలో పయనిస్తున్న ముస్లిం సోదర సోదరీమణులు ప్రతి ఒక్కరికి ఈ రంజాన్ నెలలో ఉపవాస దీక్షలు పాటించే శక్తిని ఆరోగ్యాన్ని కారుణ్యమూర్తి అల్లాహ్ ప్రసాదించాలని కోరుకుంటూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆన కట్ట సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి వర్యుల తుమ్మల

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో ని కుమ్మరిగూడెం గోదావరిపై ఉన్న ఆనకట్ట మరియు బిజీ కొత్తూరు పంప్ హౌస్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు పినపాక ఎమ్మెల్యే శ్రీపాయ ము వెంకటేశ్వర్లు గారు అశ్వరావు పేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని వ్యాఖ్యానించారు రైల్వే నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజ్యసభ లోక్సభ సభ్యులు ఒకే వేదికపై రావాల్సిన అవసరం ఉందన్నారు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా విడుదల చేసిన నీరు ఈరోజు సాయంత్రం నాటికి వైరా రిజర్వాయర్లను చేరుకుంటుందని మంత్రి తెలిపారు ముఖ్యంగా పినపాక నియోజకవర్గం లోని అశ్వాపురం, మణుగూరు, పినపాక బూర్గంపాడు మండలాలకు మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు తదానంతరం బాహుబలి మోటార్ ద్వారా విడుదల అవుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించిన తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రాజెక్టు పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అశ్వాపురం మణుగూరు బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గారు. పిరినాకి నవీన్ గారు దుర్గంపూడి కృష్ణారెడ్డి గారు యూత్ కాంగ్రెస్ నాయకులు సీతారాం ప్రాజెక్ట్ ఎస్సీ ఈ డి ఇతర ప్రజాపతి ధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 3)మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ గా ఆయేషా, అడిషనల్ కలెక్టర్ చరణ్ , డీఈవో గా కిరణ్ , ఎంఈఓ గా సభా, హెచ్ఎం గా సంతోష్, ఉపాధ్యాయులుగా ప్రవీణ్, కీర్తన, కావేరి ,చామంతి,శృతి అశ్విని, రాకేష్, ఫైజాన్, సోను, తదితరులు వ్యవహరించగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాహేశ్వర్, వెంకటేశం, అంజా గౌడ్, ప్రవీణ్, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణకాంత్, మోహన్ రావు ,యాదయ్య, మంగ నర్సింలు, శ్రీహరి,రియాజ్,భట్టు నాగరాజు, రజిత, కవిత, ఇందిరా, పద్మ తదితరులు వారి. పనితీరును పర్యవేక్షించారు ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు.




## రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమిత అతి వాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథా కై పోరు సలిపిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను రవన్న మెమోరియల్ ట్రస్ట్ మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఖమ్మం లో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న మిత్రులు ప్రజాస్వామిక వాదులు మేధావులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, కామ్రేడు రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా,ఆ తర్వాత న్యూడెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని ఆయన తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడని ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించాలని ఆయన తెలిపారు. ఆనాడు పార్టీ తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు, వాటిని నిలబెట్టుటకు శత్రుదాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని, నిలబెట్టడానికి తన జీవితాన్నంతా రంగరించికృషి చేశాడని అలానే మైదాన ప్రాంత ఉద్యమ అండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్రకృషి చేశాడని ఆయన తెలిపారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డివీకే,వివిల నాయకత్వంలో అతివాద,అవకాశవాద పంథా కు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం జరిగిందని,సరైన ప్రజా పంథా కోసం విప్లవో ద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన యోగం ఎత్తుగడల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని ఆయన తెలిపారు ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రవన్న దృఢంగా నిలబడ్డాడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మెజారిటీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా ఆ ఉద్యమాన్ని సంఘటితం చేసుకుంటూ రాష్ట్రంలో ప్రజాపంథా కు రాజకీయ సైద్ధాంతిక నిర్మాణ గుర్తింపును తెచ్చారని ఆయన తెలిపారు. 13 సంవత్సరాల సమీక్షలో కానీ 20 సంవత్సరాల సమీక్షలో గాని జరిగిన తప్పుల నుంచి నేర్చుకొని విలువైన పాటలతో ప్రజా పంథా లో పట్టాలెక్కించే వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. రవన్న మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ 1969 లో రవన్న డిగ్రీ ని వదిలేసి ఎస్ ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు పనిచేస్తూ ఆ తరువాత 1970 72 ప్రాంతం నాటికి రహస్య జీవితంలోకి వెళ్ళాడని 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరుడయ్యాడని ఆయన తెలిపారు. నిజామాబాదు నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి పట్టుదల మెలకువ ఉద్యమాన్ని న్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదని ఆయన తెలిపారు. కామ్రేడ్ రవన్న 1969 70 ప్రాంతంలో ఆనాడు చార్మజుందార్ లైన్లో కొంత కాలం పనిచేశారని ఆ తర్వాత 1972 నాటికి ఆచరణ క్రమంలో దానిని అతివాద పంథాగా గుర్తించాడని ఆయన తెలిపారు. ఆ పంథా నుంచి బయటకు వచ్చి ప్రజా పంథాలో విప్లవోద్యమ నిర్మానం జరగాలని భావించి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రామ నర్సయ్య, గడ్డం వెంకటరామయ్య తదితరులతో కలిసి పనిచేయడం ఆరంభించాడని ఎక్కువకాలం ఏజెన్సీ బాధ్యతలు తీసుకున్నాడని తెలిపారు. రవన్న మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి పుసులూరి నరేందర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు సమాజంలోని అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రిస్తుందని, సరుకుల మార్కెట్ సమాజాన్ని, మనుషుల మస్తీష్కాలను ముంచి వేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో పెట్టుబడుదారీ విధానం అభివృద్ధి చెందుతున్నాద ఈ క్రమంలోనే పెట్టుబడికి మనువాదానికి జత కుదిరి మనువాదం ఫాసీజంగా దేశంలో దూసుకు వచ్చిందని, మతం పేర అగ్ని కీలలు మతోన్మాదం జడలు విప్పి, దేశ ప్రజలను కాల్చుక తింటున్నదని ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదని ఆయన తెలిపారు.రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలునిర్వహించామనికరోనా కాలంలో 300 కుటుంబాలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులకు వ్యాసరచన పోటీలను వరద బాధితులకు బియ్యం బట్టలను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. రవ న్న స్మారకోపన్యాసాలలో ప్రసంగ పాఠాలుంటాయని "ఫాసిజం వర్గ వైరుధ్యాలు" అంశంపై విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు డి రమేష్ పట్నాయక్ ప్రసంగిస్తారని మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చెల రంగయ్య అధ్యక్షత వహిస్తారని మను స్మృతి మార్కెట్ సంస్కృతి అంశంపై సీనియర్ సంపాదకులు కే సతీష్ చందర్ ప్రసంగిస్తారని, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కే రమ అధ్యక్షత వహిస్తారని, "రవన్న జీవితము సైదాంతిగా కృషి" అనే అంశంపై మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామ చందర్ ప్రసంగిస్తారని, రవన్న మెమోరియల్ ట్రస్టు జిల్లా చైర్మన్ గుర్రం అచ్చయ్య అధ్యక్షత వహిస్తారని వారు తెలిపారు.కనుక మార్చి 9వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే రవన్న 9వ వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ ఏ వెంకన్న బందెల వెంకయ్య పార్టీ జిల్లా నాయకులు మలీదు నాగేశ్వరరావు టీ ఝాన్సీ కె శ్రీనివాస్ ఎన్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పలచౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం రోజున గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సమావేశం నిర్వహించడం జరిగినది. గ్రామీణ కళల పరిరక్షణ సమితి నూతన అధ్యక్షులుగా గ్యార కృష్ణ ఉపాధ్యక్షులుగా పాశం రామరాజు ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకుని ఆమోదించి తీర్మానించారు.మిగతా పూర్తి కార్యవర్గం ఆరవ తేదీ నాడు సాహితి ప్రియులు పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం కలదు.ఉగాది వేడుకల తీరును ఆరో తేదీ నాడు తెలుపగలమని వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్ తెలియజేశారు.

# విద్యా వ్యవస్థ ముఖచిత్రం మారాలి

## ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం ద్వారా పాఠశాల విద్య ముఖచిత్రాన్ని సమూలంగా మార్చాలని ఐటీ,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. సోమవారం నాడు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. యోగితా రాణా ఇతర ఉన్నతాధికారులతో విద్యాసంస్కరణలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు ప్రపంచానికి ప్రతిభావంతులను అందించిన ప్రభుత్వ స్కూళ్లు ఎందు వల్లనో ఇప్పుడా పరిస్థితిలో లేవని ఈ సందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడలేక పోతున్నామని దీనికి దారితీసిన కారణాలపై అధ్యయనం చేసి మార్పులకు శ్రీకారం చుట్టాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.“స్కూళ్లలో మౌలిక సదుపాయాలు మరింత మెరుగు పర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కూడా అత్యుత్తమ చదువులను అందించాలని సిఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు అనువైన పరిస్థితులను విద్యాశాఖ కల్పించాలి.గుజరాత్ నుంచి ఏటా 30- 40 మంది ప్రభుత్వ ఉపాధ్యాయాలు సింగపూర్ కు వెళ్లి ఉన్నత శిక్షణ పొంది వస్తున్నారు. ఆ తరహా ప్రయత్నం మనవద్ద కూడా జరగాలి.ఫిన్లాండ్, ఫ్రాన్స్,యుకెలలోని విద్యా ప్రమాణాలపై అధ్యయనం చేసి మన వద్ద కూడా ఆ స్థాయి విద్యను ప్రవేశ పెట్టాలి. పాఠ్యాంశాలను మార్చాలి.సింగపూర్ ప్రభుత్వం మన దగ్గర ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఏర్పాటు చేయడానికి అంగీకరించింది.త్వరలోనే సింగపూర్ బృందం పర్యటిస్తుంది. మన ఉపాధ్యాయులను కూడా ఇతర దేశాలకు పంపించి నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది”. దానికి సంబంధించిన విధి విధానాలు సిద్ధం చేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులను ఆదేశించారు. “వచ్చే 2-3 ఏళ్లలో మన విద్యా విధానంలో సమూల మార్పులు జరగాలి. విద్యపై ఎంతో ఖర్చు పెడుతున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ఢిల్లీలోని ప్రభుత్వ స్కూళ్ళను పరిశీలించి అందులో మెరుగైన విధానాలను అమలు చేసే విషయం పరిశీలించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సును కర్రికులమ్ లో భాగం చేయాలి“కింది తరగతుల నుంచే విద్యార్థులకు కృత్రిమ మేధపై అవగాహన కల్పించాలి. హైస్కూలు స్థాయిలో దానిని వినియోగించి తెలివితేటలను పెంచుకునేలా చూడాలి. భేషజాలకు పోకుండా కన్సల్టెంట్ల సేవలను తీసుకోవాలి. మన ఆలోచనల కంటే వారి సూచనలు వాస్తవికంగా ఉంటాయి. ఒకప్పుడు డిఇఓలు తరచూ స్కూళ్లను తనిఖీ చేసేవారు. ఎంఇఓలు కూడా ఇతర పనులు చేస్తున్నారు తప్ప విద్యాప్రమాణాలు పెంచే ప్రయత్నం జరగటం లేదు. స్కూళ్లలో వక్తృత్వ పోటీలు జరిగేవి. విద్యార్థులను పిక్నిక్ లకు తీసుకెళ్లేవారు.ఎక్సకర్షన్లు ఉండేవి. ప్రైవేటు స్కూళ్లలో ఇవన్నీ జరుగుతున్నాయి. వచ్చేతరం పిల్లలకు మనం ప్రపంచస్థాయి విద్యను అందించగలిగితేనే వాళ్లు పోటీ ప్రపంచంలో మనగలగుతారు. ఈ విషయాన్ని గుర్తెరిగి సమూల మార్పులకు దారి వేయాలి అని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పాఠశాల విద్య డైరెక్టర్ ఇ. వెంకట నర్సింహారెడ్డి, అదనపు డైరెక్టర్ లింగయ్య, ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరిలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి ....

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం మూటపెల్లి గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న రాయికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల పట్టణ కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో మూటపెల్లి గ్రామ బి ఆర్ ఎస్ సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్, పూదారి వేణు, ప్రధాన కార్యదర్శిగా సండ అంజయ్య మరియు యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు , ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేష్, సురకంటి రాజేశ్వర్ రేడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీ నర్సయ్య నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి ,రానున్న స్థానిక సంస్థల ఎలక్షల్లో మన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని , కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందని రానున్న భవిష్యత్ లో పార్టీ అధికారంలోకి రావడం కాయమని వారు అన్నారు.ఈ కార్యక్రమలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, కంటే గంగారం, నాయకులు ప్రశాంత్ రావు,పవన్ ,ఆరె బుచ్చన్న, నాగరాజు, సురేష్ , గుండ నాగరాజు, క్రిష్ణ, షకిల్, రాజేష్, అజయ్, వంశీ, రఘు , మోక్సద్, వినిత్ తదితరులు పాల్గొన్నారు...




## ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో అనంత సాయి జ్యోతి కుమారులు నీయన్ లిఖిత్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ చేసి పండ్లు స్వీట్లు మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి సాయి- జ్యోతి దంపతులకు కి ప్రత్యేక ధన్యవాదాలు నీయన్ లిఖిత్ ఎస్ జె కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా విజయేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని జెడ్పిటిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్ మాజీ సర్పంచులు షేక్ సయ్యద్ మియా ,రావులపాటి భాస్కర్ ,షేక్ మదర్ షా, నాయకులు బలుగూరి నగేష్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్, పగిళ్ల లాలయ్య, టికే గౌడ్, రావుల సైదులు గౌడ్ ,యాదగిరి రెడ్డి గోవర్ధన చారి తదితరులు పాల్గొన్నారు

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 3)



ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు.ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు.సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతుని కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం చేసిన యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి

నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి మృతి చెందగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి గారు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయగా మృతుని కుటుంబానికి అందచేసిన నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్,బత్తిలి మహేష్,బేతి భరత్,స్వామి, రవి,దీక్షపతి,కళ్ళపెల్లి రాజేష్,అరుణ్,అరవిందు, రఘు,తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వలిగొండ మార్చి 3 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని టేకుల సోమరం గ్రామంలో.ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.నిర్వహించారు. 22 సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై వారి వారి అనుభూతులు ఆనందంగా పంచుకున్నారు .అనంతరం విద్య నేర్పిన గురువులకు ఘనంగా సన్మానం చేశారు. భవిష్యత్తులో స్నేహితులకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం కలిసి ఆదుకుందామని మరియుపాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి మల్లారెడ్డి, గోవర్ధన్, రంగరాజన్ ,శ్రీనివాసచార్యులు, సత్తిరెడ్డి ,విజయేందర్ రెడ్డి, శంకర్, ప్రభాకర్, శ్రీనివాస్, రాములమ్మ మరియు శ్రీలత తదితర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .




## ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చని అసమర్థ రేవంత్ సర్కార్

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పదిహేను మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



# విద్యుత్,అధికారులపర్మిషన్‌లేకుండాట్రాన్స్ ఫార్మర్,లుఆపుచేయడం చట్టరీత్యా నేరం...

ఎలక్ట్రికల్,ఏఈరాజశేఖర్. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లాఇటిక్యాల మండలం పరిధిలోని చాగాపురం గ్రామపంచాయతీ,తొమ్మిదవవార్డుపరిధిలోని బయటగేరుమసీదుదగ్గర నిన్న అనగా 02-03 2025 న అందాజ3.00 గంటల ప్రాంతంలో గుర్తు తెలియనివ్యక్తులువిద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ని బంద్,చేయడంజరిగింది ఈ విద్యుత్ సరఫరా అంతరాయంపట్లకాలనీ ప్రజలుచాలాఇబ్బందులు గురికావడంజరిగింది కాలనీవాసులుసమస్యనువిద్యుత్,ఏఈరాజశేఖర్,దృష్టికితీసుకుపోవడంజరిగింది. అందుకు స్పందించినఏఈరాజశేఖర్,కాలనీవాసులనుంచితెలుస్తున్నసమాచారంప్రకారంఇప్పటినుంచి ఎవరైనావిద్యుత్,అధికారుల పర్మిషన్ లేకుండా ట్రాన్స్ఫార్మర్ ను ఆఫ్ చేసినఇంకాఏఇతరకార్యకలాపాలు చేసిన వారిపై విద్యుత్ శాఖ వారు కఠినమైనచర్యలు తీసుకోవడంజరుగుతుందని ఏఈ రాజశేఖర్ అన్నారు. చాగాపురం గ్రామప్రజలు,కాలనీవాసులుఅందరూఅధికారులకు సహకరించాలని ఎలక్ట్రికల్,ఏఈరాజశేఖర్ కోరారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వంనాణ్యమైనవిద్యుత్,అందించాలని ముఖ్య ఉద్దేశంతో ఉన్నది.ఇటువంటిసమస్యమళ్ళీపునావృతమైతే అట్టి వారిపై విద్యుత్ శాఖ నుంచి చట్టమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడంజరుగుతుందని ఏ ఈ రాజశేఖర్ చాగాపురంగ్రామప్రజలకు సూచించారు.



# భవిష్యత్ తరాలతోనే భావిభారతం: కెఎల్ఆర్

మంచి చదువుతోనే పేదరికం పోతుంది. గొప్ప ఆలోచనలే గొప్ప వ్యక్తులను తయారు చేస్తాయి
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):




నైపుణ్య శిక్షణలో లీడ్ ఇండియా అధినేత సూచనలు.మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలంటే నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, లీడ్ ఇండియా అధినేత శ్రీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.సిద్దిపేట జిల్లా కుకునూర్ మండలం యల్లాయిగూడలోని విజయలక్ష్మీ మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు కేఎల్ఆర్.పేదరికం పోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని లక్ష్మారెడ్డి సూచించారు. గొప్ప గొప్ప చదువులు చదివి విదేశాలకు పోకుండా మన దేశానికి సేవ చేసి... అగ్రదేశాల నిపుణులు సైతం భారత్ కు వచ్చి పని చేసేలా చేయాలని భవిష్యత్ తరాలకు లక్ష్మారెడ్డి సూచించారు.ఈ స్కూల్ లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించటం అభినందనీయమని యాజమాన్యాన్ని కిచ్చెన్న కొనియాడారు.విజయానికి పేదరికం అడ్డుకాదన్న కేఎల్ఆర్... మంచి ఆలోచనలు, పాజిటివ్ థృక్పథంతో ముందు వెళ్లాలని సూచించారు. ఏదైనా సాధించాలన్న తపన చిన్నతనం నుంచే ఉండాలని.. దానిపై ధ్యాస పెట్టి రోజూ మననం చేసుకోవాలని... పుస్తకాల్లో రాసుకోవాలని విద్యార్థులకు కిచ్చెన్న తెలిపారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆదిశగా ప్రోత్సాహించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు. కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా లక్షల మంది విద్యార్థులకు లీడ్ ఇండియా నైపుణ్య శిక్షణ ఇవ్వటం సంతోషమని టీచర్లు అన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విషయంలో జస్టిస్ శమిమ్ అక్తర్ నివేదికలో లోపాలు సవరించాలి- ఎమ్మార్పీఎస్

ఈనెల 5 న ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా దప్పు ప్రదర్శనను విజయవంతం చేయండి
ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్



మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బోనకల్ మండలం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో లిఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయం లో జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక లో లోపాలను సరిచేసి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎస్సీ వర్గీకరణను ఒకటి రెండు మూడు గ్రూపులుగా కాకుండా ఏబిసిడి గ్రూపులుగా కేటాయించి అన్ని కులాలకు సమన్యాయం చేయాలని మరియు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఇద్దరకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ఈ నెల 4 నుంచి 10 వరకు జరిగే దప్పుల ప్రదర్శన లో భాగంగా ఈ నెల 5 న ఉదయం 10:00 గంటలకు ఖమ్మం కేంద్రంగా జరిగే మాదిగల మహా దప్పు ప్రదర్శనలకు గ్రామ మండల కేంద్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అలాగే లిఈ కార్యక్రమం లో ఎమ్మెస్ పి జిల్లా కార్యదర్శి తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు మంద అశోక్ మాదిగ,ఎం ఎస్ సిపి మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల గౌరవ సలహాదారులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ,గద్దల రవీంద్ర మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలి.తోటమల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడంతో పాటు, కొత్త రుణాల కోసం షెడ్యూలు విడుదల చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో చుంచుపల్లి, నెహ్రూ బస్తీ, బర్మా క్యాంప్, బాబు క్యాంప్, రామవరం, విద్యానగర్ కాలనీ లో సోమవారం విస్తృతంగా పర్యటించి పలువురు ప్రముఖులను కలుసుకొని సంఘం బలోపేతం పై చర్చించారు.ఈ సందర్భంగా కొత్తగూడెంలో నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ అసోద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలో జాతీయ మాల మహానాడు ను బలోపేతం చేయడంతో పాటు, సంస్థాగత నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఐక్యతగా ఉండి పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల తరహా 20 శాతం రిజర్వేషన్లు పెంచుకునేలా కృషి చేయాలని కోరారు.అలాగే జిల్లాలో అర్హులైన దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయడంతో పాటు కొత్త రుణాలు మంజూరు చేయడం కోసం షెడ్యూలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళిత బంధు అమలు చేస్తున్నామని చెప్పి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పేరుతో అర్హులైన దళిత కుటుంబానికి 12 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని ఎన్నికల్లో హామీఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.వీటితో పాటుగా అర్హులైన దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు జెట్టి మోహన్,రాజాని దేవయ్య,మాజీ ఎంపీటీసీ కేడెం రాము,జెంజర్ల కృష్ణ.జె.కె,పండుగ రాజేశ్వరరావు,మెల్లం పురుషోత్తం,బట్టు శ్రీనివాసరావు,తాటూరి ఈశ్వరయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు తోకల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సీతారామ ప్రాజెక్ట్ ఎత్తిపోతల పనులను పరిశీలించిన తుమ్మలములకలపల్లి మండలం పూసుగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 2 ను పరిశీలించిన మంత్రి తుమ్మల.పంప్ హౌస్ టు నుంచి గోదావరి జలాలను దిగువకు విడుదల.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టు గా ఉంది.తెలంగాణ కు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రి నీ కలిసేందుకు సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిల్లీ వెళ్లారు.దక్షిణాది రాష్ట్రాల పై కేంద్రం వివక్ష చూపిస్తుంది.జనాభా నియంత్రణ చేస్తే బహుమతిగా నిధులు తగ్గిస్తున్నారు.రాజీవ్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కు సాగునీరు.సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లిఫ్ట్ లతో గోదావరి జలాలు తరలింపు.వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు తరలింపు తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ.లక్షా 30 వేల ఎకరాల్లో సాగు నీటి ఎద్దడి లేకుండా నీటి తరలింపు.సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు.

# వికలాంగుల సంక్షేమశాఖ క్యాంపులు ఏర్పాటు శ్రీరాములు

మహేశ్వరం నియోజకవర్గం లో 5వ తేదీన సరూర్నగర్ లోని డి టి ఆర్ సి భవనంలో క్యాంపు ఏర్పాటు
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):





**ఉపకరణాల అందజేతకు ప్రత్యేక శిబిరాలు**

ఆర్టిఫిషియల్ లింబ్ మానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉపకరణాలు అందజేయనున్నట్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రకటించారు.

వయోవృద్ధులకు చేతికర్రలు, వాకర్స్, వినికిడి యంత్రాలు, దివ్యాంగులకు ఛార్జింగ్ బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్, కాలిపర్స్, కృత్రిమ కాళ్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

జిల్లాలో ఈ నెల 4 నుంచి 6 వరకు (మార్చి - 2025) క్రింద పేర్కొన్న తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల ద్వారా అర్హులను గుర్తించి, వారికి అవసరమైన ఉపకరణాలను అందించనున్నారు.

**ఈ క్రింది 04 పత్రాలు ప్రతి లబ్ధిదారుని నుండి తప్పనిసరిగా సమర్పించాలి:-**

i) వికలాంగ ధృవీకరణ పత్రం (కనీసం 40% వికలాంగత తప్పనిసరి, అన్ని సహాయ పరికరాలకు అనివార్యం).

ii) ఆదాయ ధృవీకరణ పత్రం (లబ్ధిదారు లేదా వారి సంరక్షకుల మొత్తం సంవత్సరానికి ఆదాయం రూ. 2,70,000/- లేదా అంతకంటే తక్కువగా ఉన్నట్లు చూపే పత్రం. (ప్రభుత్వ అధికారి లేదా సర్పంచ్, మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ లేదా బీపీఎల్ రేషన్ కార్డు లేదా వికలాంగ పెన్షన్ ధృవీకరణ పత్రం ద్వారా జారీ చేయబడినది).

iii) లబ్ధిదారు యొక్క ఆధార్ కార్డు.

iv) యూడీఐడి (యూనిక్ డిసబిలిటీ ఐడెంటిటీ) కార్డు.

| Sl.No. | Place | Assembly Constituencies Catering | Date of Organizing Assessment Camp | Venue |
|---|---|---|---|---|
| 1. | చేవెళ్ల | చేవెళ్ల | 4/3/2025 | చేవెళ్ల అట్లాస్ మినీ హాల్ |
| 2. | డి డి ఆర్ సి సరూర్నగర్ | సరూర్నగర్ | 5/3/2025 | డి డి ఆర్ సి సరూర్నగర్ |
| 3. | శంషాబాద్ | శంషాబాద్ | 6/3/2025 | శంషాబాద్ మహిళా మండలి కమ్యూనిటీ హాల్ |

జిల్లా సంక్షేమ అధికారి
రంగా రెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలోని అనేకమంది వయోవృద్ధులు వికలాంగులు కోసం అలింకో సంస్థ (అలింకో – ఆర్టిఫిషల్ లింబ్స్ మణ్యుక్చరింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ) జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించి అర్హులైన వికలాంగులకు పరికరాలు అందించడానికి కేంద్ర మంత్రికి లేఖ రాయడం జరిగింది.ఫలితంగా...కేంద్ర ప్రభుత్వ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ మినిస్టర్ వీరేంద్ర కత్తికి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ మరియు అలిమ్కో సంస్థ ద్వారా ఈ నెల.. 4వ తేదీన చేవెళ్ల టౌన్ అట్లాస్ మినీ హాల్ నందు5వ తేదీన సరూర్ నగర్ లోని డిడిఆర్సి భవనంలో6వ తేదీన శంషాబాద్ మహిళా మండలి భవనంలో ఈ క్యాంపులు నిర్వహిస్తున్నారు. అర్హులైన వయోవృద్ధులకు వికలాంగులకు వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, బ్యాటరీ ట్రై సైకిల్లు, విరిగిన కాళ్లు, చేతులకు కృత్రిమ అవయవాలు ఉచితంగా ఇస్తారు. ఈ క్యాంపునకు హాజరయ్యే వికలాంగుల1. ఆధార్ కార్డు,2. వికలాంగుల సర్టిఫికెట్, 3.రూ. 2,70,000/- లోపు ఉన్న వార్షిక ఆదాయ ధ్రువీకరణ పత్రంయూనిక్ డిజేబులిటీ ఐడెంటి కార్డు తీసుకొని ఈ క్యాంపులకు హాజరు కావాలని కోరుతున్న.లికేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్యాంపులను మహేశ్వరం నియోజకవర్గంలోని అర్హులైన వికలాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాను.అందెల శ్రీరాములు యాదవ్‌బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్

# పుట్టినరోజు సందర్భంగా పదో తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు

పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేసిన మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, తన జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"టెన్త్ బోర్డు ఎగ్జామ్స్ పాస్ కావడమే నాకు మీరు ఇచ్చే బర్త్డే గిఫ్ట్"అని పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ, వేముల నర్వ, కేశంపేట, నిరుద వెల్లి, కాకునూర్, కొండారెడ్డి పల్లి, ఎక్లాస్ ఖాన్ పేట్, కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న విద్యార్థులతోపాటు, కేశంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని సూచించారు. బోర్డ్ ఎగ్జామ్స్‌ను ఒత్తిడి లేకుండా, ఆడుతూ పాడుతూ రాయాలని సలహా ఇచ్చారు. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని, రేపటి భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని ప్రేరణనిచ్చారు. విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. జన్మదిన సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ చదువులపై దృష్టి పెట్టి, ఒత్తిడి లేకుండా పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన ఆశించారు. విద్యార్థుల భవిష్యత్తు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది కాబట్టి, వారు తమ చదువులపై దృష్టి పెట్టడం చాలా అవసరం అని తెలిపారు.ఈ సామాజిక సేవల ద్వారా విద్యార్థులలో ప్రేరణ నింపిన తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కృషికి అభినందనలు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 3, కొండమల్లేపల్లి.

దేవరకొండ మండల పరిధిలోని కొమ్మేపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబు గారు మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో షేక్ బాబు గారి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబానికి పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి సతీష్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వంగూరి మమతా రాజ్ గౌడ్, చింతపల్లి వెంకటయ్య, తుమ్మల శ్రీనివాస్ రెడ్డి, చింతపల్లి చంద్రశేఖర్, లాలికోట ముత్యాలు, దర్శనం బాలయ్య తదితరులు ఉన్నారు.

# ముదిగొండ ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రులు మంజూరు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




మధిర నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రానున్న అత్యున్నత వైద్య సేవలు ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి 22 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం.ఏ మాత్రం అనారోగ్యం పాలైన.. అయితే ఖమ్మం, లేదంటే విజయవాడ పరుగులు పెట్టాల్సిన పరిస్థితి. పదుల కిలోమీటర్లు ప్రయాణించి, లక్షలు ఖర్చు పెడుతున్న దుస్థితి. నిపుణులైన వైద్యులు లేక దశాబ్దాలుగా ఎరుపాలెం, ముదిగొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాథమిక వైద్యశాలలో ఒకే ఒక డాక్టర్, ఆస్పత్రులు శిథిలావస్థకు చేరాయి. నియోజకవర్గ ప్రజలకు విద్య, వైద్యం, సాగు రంగాల్లో శాశ్వత పరిష్కారం చూపించాలని నిరంతరం తపించే డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క మల్లు ప్రజా ప్రభుత్వంలో శరవేగంగా అనుమతులు సాధిస్తున్నారు. పదేళ్ల కరువు తీరిపోవాలన్న కసి ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది.పీపుల్స్ మార్చ్ పేరుతో మధిర నియోజకవర్గ పల్లె పల్లెనా పాదయాత్ర చేశారు. ఏ గ్రామానికి, ఈ అవసరం ఉందో నాడే రాసుకున్నారు. వాటిని నేడు ఒక్కొక్కటి పక్కాగా అమలు చేసుకుంటూ అభివృద్ధిలో రాష్ట్రంలో నే మధిర నియోజకవర్గాన్ని మోడల్ గా నిలుపుతున్నారు.భట్టి విక్రమార్క ఎక్కడ ఉన్నా ఆయన మనసంతా మధిర చుట్టే తిరుగుతుంది, మధిర జనం కనబడితే చాలు చిరునవ్వుతో ఆగిపోతారు.. ఆపన్న హస్తాన్ని అందించి ముందుకు కదులుతారు. అందుకే ఎవరెన్ని మాట్లాడిన ఆయన వెంట మధిర జనం పరుగులు పెడతారు.. పూలతో స్వాగతం పలుకుతూ, కలకాలం మీరే కావాలంటూ మంగళహారతులు పడతారు. ఆయన పర్యటన అంటే నియోజకవర్గం ప్రజలకు పండుగే.. చిన్న, పెద్ద తేడా లేకుండా రోడ్ల వెంట పరుగులు పెడతారు.గత పది ఏళ్ళు నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గము.. ప్రస్తుతం వేలకోట్ల అభివృద్ధి పనులతో ఏ పల్లెనా చూసిన ఉత్సాహం ఉప్పొంగుతుంది. ప్రశ్నించేవాడు లేదా పాలించేవాడే నాయకుడు కావాలన్నా ఎన్నికల ముందు మాటలు మనసంతా నింపుకొని ఆచరణలో చూపెడుతున్నారు.ఈ క్రమంలోనే తాజాగా ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో 50 పడకల ఆసుపత్రిలో నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి ప్రభుత్వం రూ. 22 కోట్లు ఖర్చు చేయనుంది. ఇంతకాలం ప్రాథమిక వైద్యానికే పరిమితమైన ముదిగొండ, ఎర్రుపాలెం మండల కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజా ప్రభుత్వం తాజా నిర్ణయంతో చిన్నపిల్లల అనారోగ్యం, ఎముకలు సమస్యలు, మహిళల అనారోగ్యం తోపాటు సాధారణ జబ్బులకు ఎం.డి. స్థాయి డాక్టర్లు మండల కేంద్రంలోనే మ కాం వేసి వైద్య సేవలు అందించనున్నారు. ఆధునిక భవనం, రోగం నయం అయ్యే వరకు ఆస్పత్రిలోనే ఉండి చికిత్స పొందేందుకు అవసరమైన భోజనం, వసతి వంటి అన్ని సదుపాయాలు కొత్త ఆసుపత్రిలో అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం తాజా నిర్ణయంతో రెండు మండలాల్లో లక్షలాదిమంది నిరుపేద, మధ్య తరగతి వర్గాలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందుబాటులోకి రానుంది. కరోనా వంటి మహమ్మారులు వచ్చినా ఇక నిర్భయంగా ఎదుర్కోవచ్చు.

# సంతోషిమాత దేవాలయంలో ఘనంగా జీవ ధ్వజ పునర్ ప్రతిష్ఠ మహోత్సవం

దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత

శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి ప్రజా గొంతుక న్యూస్,(మార్చి3) సూర్యాపేట:





దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహ భాషణ ము చేశారు. మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు. భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు. భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని, వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు. నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు. రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషములకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజలు కళాన్యాసం, కళా హోమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఏ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మం0డ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అర్చకుడికి ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దాసాంజనేయ స్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల రాజగోపాల ఆచార్యులు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కారణంగా పలువురు బ్రాహ్మణ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి లు గౌరవాధ్యక్షులు తోటి అర్చకులు ఘనంగా నివాళులు అర్పించారు.ధూప దీప నైవేద్య రాష్ట్ర జిల్లా సంఘము నుంచి అన్ని విధాల అర్చకుల కుటుంబాన్ని ఆదుకుంటామని కొంత చేయూతనిచ్చి వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేశారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్న వజుల ప్రసాద శర్మ రాష్ట్ర సంఘము నుంచి పదివేల రూపాయలు అలాగే అర్చకులు అందరూ కూడా కొంత ఆర్థిక పరంగా సహాయాన్ని అందించి కోశాధికారి ప్రసాదశాస్త్రి పురాణం కిరణ్ కుమార్ సుమన్ శర్మ ఆంజనేయ కుమార్ శర్మ సంతోష్ సురేష్ కుమార్ పెనుమర్తి సత్యనారాయణ దొడ్ల రాఘవ శర్మ ఆచార్యుల కుటుంబ సభ్యులుఈ కార్యక్రమాన్ని దగ్గరుండి అంతిమయాత్ర దహన సంస్కారాలు నిర్వహించారు.

# మార్చి 10న జరిగే మిలియన్ మార్చ్ డే ను జయప్రదం చేయాలి

కరపత్రం ఆవిష్కరణ చేసిన నాయకులు ప్రజా గొంతుక న్యూస్,(మార్చి3) సూర్యాపేట:



ఈనెల మార్చి 10న హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ నుంచి గన్ పార్క్ లోని అమరవీలు స్థూపం వరకు పదివేల మంది తెలంగాణ ఉద్యమకారులతో జరిగే గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి రెడ్డి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి లింగయ్య, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్ డే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. 2011 మార్చి 10న సీమాంధ్ర దోపిడి పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తి దండెత్తిన రోజు అని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్రలో పోలీస్ బూట్ల చప్పులతో తుపాకి తూటాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని గర్జించిన రోజని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులకు 30,వేల గౌరవ భృతి ప్రతినెల ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మిలియన్ మార్చ్ లో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక, తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్, పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ మిలియన్ మార్చ్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు హాజరై విజయవంతం చేయాలని చేయాలని కోరారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్, కె, యూసుఫ్ షరీఫ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కే సయ్యద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి శెట్టి అంజయ్య, ప్రధాన కార్యదర్శి భారీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కోడెం రాములు తల్లి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడెం రాములు తల్లి స్వర్గస్తులైనందున వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, సీనియర్ నాయకులు పాలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, సందగళ్ళ సతీష్ గౌడ్, తోర్పునూరి రవి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ , గుండు నరసింహ, పాలమకుల నర్సింగ్,గుండు దేవేందర్, బ్రాహ్మడ్లపల్లి రాజు, పబ్బతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారత కోసం బీసీ సేన కదలిక

షాద్ నగర్‌లో మహిళల కమిటీ ఏర్పాటు అధ్యక్షురాలిగా బాస వరలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా గొంతుక /షాద్ నగర్



మహిళలను రాజకీయంగా ప్రోత్సహించే లక్ష్యంతో బీసీ సేన మహిళా కమిటీ,షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన మహిళా కమిటీని బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షులు చంద్ర శేఖరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షురాలిగా బాస వరలక్ష్మి ని నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ విచ్చేసి, మహిళా సాధికారతపై మరియు బీసీ వర్గాల అభివృద్ధిపై తమ కట్టుబాటును ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షురాలు మాట్లాడుతూ, "బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా, మహిళలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ముందుకు సాగేందుకు మా బీసీ సేన శక్తివంతంగా పనిచేస్తుంది. షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా కమిటీ ఏర్పాటు కావడం ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది మహిళా శక్తికి నూతన దిశను అందిస్తుంది" అని పేర్కొన్నారు.అలాగే, బీసీ రిజర్వేషన్లు, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం మరింత బలమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. "బీసీ సేన ఎల్లప్పుడూ న్యాయ పోరాటాల్లో ముందుంటుంది. మహిళల హక్కుల కోసం నిరంతరం పని చేస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ కన్వీనర్ సత్యం, టౌన్ అధ్యక్షులు తంగేడు పల్లి శంకర్, కోశాధికారి చందులాల్, ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ, పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ తదితర బీసీ సేన నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై విద్యార్థులంతా ఉద్యమించాలి.నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నేడు ప్రభుత్వ విద్యారంగమంతా ప్రైవేట్ ఫరం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పచెబుతున్నారని ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థులంతా ఉద్యమించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాడుగంటి నాగరాజు అన్నారు.కొత్తగూడెం రైటర్ బస్తీలో జరిగిన జనరల్ బాడీ లో నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎన్నుకోబడ్డ నాయకత్వం విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పారిశ్రామిక రంగం గా ఉన్నటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉద్యోగ అవకాశాల కోసం కూడా కొట్లాడాలని వారన్నారు. చదువుకొని ఉద్యోగం లేక అనేకమంది విద్యార్థులు నిరుద్యోగులుగా మారారని వారన్నారు.అందంగా తీర్చిదిద్దిన గ్రంథాలయాలలో నిరుద్యోగులతో కలకలలాడిపోతున్నాయని అవి చూసి అయిన నోటిఫికేషన్ ఇవ్వాలని వారన్నారు.ఆదానీ,అంబానీ చేతుల్లోకి ప్రభుత్వ విద్య ఎట్ట పడుతుందని ప్రభుత్వ విద్యను కాపాడడం కోసం విద్యార్థులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా శ్యామ్,ప్రణయ్ లో ఎన్నిక.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులుగా శ్యామ్,ప్రధాన కార్యదర్శిగా ప్రణయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా ఇరప రాజేష్ సహాయ కార్యదర్శిగా పి వెంకటేష్ కోశాధికారిగా భాస్కర్‌లి తో పాటు మరో పదకొండు మంది కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ జనరల్ బాడీలో భవిష్యత్తు కార్యక్రమాలు తీర్మానాలులి చేయడం జరిగింది.గిరిజన,మైనింగ్ యూనివర్సిటీలను నెలకొల్పాలి.ఖాళీగా ఉన్న అధ్యాపక వార్డెన్ ఎంఈఓ ల పోస్టులను భర్తీ చేయాలి.కేజీబీవీ లో అధ్యాపకులను పర్మినెంట్ చేయాలి.పెండింగ్ లో ఉన్న హాస్టల్ వర్కర్ల జీతాలను ఇవ్వాలి.విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇవ్వాలి.ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలి.అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలి.హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలను వ్యతిరేకించాలి.భగత్ సింగ్ వర్ధంతులను జరపాలి. జనరల్ బాడీ లో ఈ తీర్మానాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శ్యామ్,ప్రణయ్,పి.వెంకటేష్,రఘు,కిరణ్,జస్వంత్,రామ్ చరణ్,మనస్వి,రాగిణి,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇటుక బట్టీల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

వలస మైనర్ లతో ఇటుకల తయారీ చేయిస్తున్న యాజమాన్యం సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్

ప్రజా గొంతుక మార్చి 3 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి




ములకలపల్లి మండల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాసిల్దార్ పుల్లారావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండల పరిధిలోని రాజుపేట కాలనీ శివారు వాగు సమీపంలో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్నారు అని ఇటుకలు తయారీ కాల్చే పొగ దుమ్ము ధూళి కారణం కాలుష్యం ఏర్పడి ప్రజల కు రహదారిపై వచ్చే వాహనాదారుల కు అనారోగ్యేబరిన పడుతున్నారని అన్నారు.ఛత్తీస్ ఘడ్,మహారాష్ట్ర రాష్ట్రనుండి వివిధ ప్రాంతాల నుంచి మైనర్ వలస కార్మికులతో పనులు చేపించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నా యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అడవిలో కలప ను ఇటుక బట్టీల కాలడానికి ఉపయోగించుకుంటున్నారు అని ఈ తథంగంపై ఫారెస్ట్ అధికారులు తెలిచి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.వరస కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇటుక బట్టీల యాజమాన్యం వలస కార్మికులతో వెట్టి షాకిరి చేపించుకుంటున్నారు అని వలస కార్మికులకు సరైన కూలీ ఇవ్వకుండా కార్మికుల రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు.అక్రమంగా ఇటుక బట్టీలు నడిపిస్తున్న యజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కలపను స్వాధీనం చేసుకోవాలని అన్నారు.మాకు ఎవరి అనుమతులు అవసరం లేనట్టుగా వివరిస్తూ ఇష్టానుసారంగా నాణ్యతలేని ఇటుకలు తయారు చేస్తూ ప్రజల నుంచి అధిక పైకం వసూలు చేస్తున్న ఇటుక బట్టిల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాణ్యతలేని ఇటుకలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించి కార్మికులకు రోజు కూలి 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు,కీసరి వీరభద్రం,మడకం రమేష్,కొండ్రు రాజులు మరియు రాము తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే.. .. ఉత్తమ ఫలితాలు వస్తాయి

ఇంఫాక్ట్ ఫౌండేషన్ జెసిఐ లోకల్ ప్రెసిడెంట్ ప్రముఖ మోటివేషన్ ట్రైనర్ లింగరాజు పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకి అవగాహనా కార్యక్రమం మోటివేషనల్ ప్రోగ్రామ్ ప్రతి విద్యార్థి బాల్యంలోనే ఒక లక్ష్యం పెట్టుకొని ఉన్నత స్థానాలకి ఎదిగేలా కృషిచేయాలి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):






రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు– మన బడి బృందం, అదే గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి యాదగిరి ఆధ్వర్యంలో ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు మరియు జెసిఐ లోకల్ ప్రెసిడెంట్ ప్రముఖ మోటివేషనల్ ట్రైనర్ లింగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తూ, అనుకున్న మార్కులు సాదించాలన్నారు.పదవతరగతి విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాయాలన్నారుఉన్నత లక్ష్యాలని పెట్టుకొని, పట్టుదలతో ముందుకు వెళ్తే జీవితంలో అనుకున్నది సాధించోచ్చానరు.విద్యతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి తమ గురువులు, తల్లితండ్రులు చెప్పిన మాటలు వింటూ మంచి క్రమశిక్షణతో మెలగాలన్నారు.పూర్వ విద్యార్థి, ఇంపాక్ట్ ఫౌండేషన్ సభ్యులు అయినటువంటి యాదగిరి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకగ్రాతతో చదువుతూ మన తల్లితండ్రుల ఆశయాలని నెరవేర్చాలన్నారు.విద్యార్థుల మొదటి అడుగు పాఠశాలలో ప్రారంభం అవుతుందని, కాబట్టి విద్యార్థులు చదువుని నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న నిర్దేశాలని చేరుకోవాలన్నారు.మన తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని, అలాగే మంచి నైపుణ్యమైన ఉపాధ్యాయులు ద్వారా విద్యని అందిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అవకాశాలని ఉపయోగించుకొని మంచి మార్కులు సాధిస్తూ మన పాఠశాలని మండలంలోనే ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేల ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇంపాక్ట్ ట్రైనర్స్ మాధవరెడ్డి, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి 03/03/25



రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ప్రతి గ్రామంలో, పట్టణాలలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా అందులో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపెల్లి గ్రామ బిఆర్ఎస్ నూతన సమన్వయ కమిటీ ఏర్పాటుచేశారు సమావేశంలో పాల్గొన్న రాయికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు మండల మరియు పట్టణ కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో మూటపెల్లి గ్రామ బిఆర్ఎస్ సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్,ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్,పూదరి వేణు,ప్రధాన కార్యదర్శిగా సండ అంజయ్య మరియు యువజన విభాగం అధ్యక్షుడిగా గుమ్మల నాగరాజు,ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేష్,సురకంటి రాజేశ్వర్ రేడ్డి,ప్రధాన కార్యదర్శిగా తొగరి లక్ష్మీ నర్సయ్య నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేయాలి ,రానున్న స్థానిక సంస్థల ఎలక్షలల్లో మన పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పని చేయాలని , కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా వుంటుందని రానున్న భవిష్యత్ లో పార్టీ అధికారంలోకి రావడం కాయమని వారు అన్నారు.ఈ కార్యక్రమలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, కంటే గంగారం, నాయకులు ప్రశాంత్ రావు,పవన్ ,ఆరె బుచ్చన్న, నాగరాజు, సురేష్ , గుండ నాగరాజు, క్రిష్ణ, షకిల్, రాజేష్, అజయ్, వంశీ, రఘు ,మోక్సద్, వినిత్ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 03 (ప్రజాగొంతుక):





మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ నూతన కార్యాలయంను మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు శ్రీ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, చిన్న చిన్న సమావేశాలు పేట్టుకోవడానికి ఎంతగానో తోడ్పడుతుందని, సంఘం సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యలయం ను నిర్మించుకోవడం అభినందనియం అని %ూాజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య తన దృష్టికి తీసుకువచ్చిన పరిష్కరిస్తానని , మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని %ూాజ% చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ కొక్కల్ల బాల్ రాజు గుప్తా, జనరల్ సెక్రటరీ:– కొండూరు మురళి గుప్తా కోశాధికారి:–దొడ్ల సుధాకర్ గుప్తా ,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్తా,శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## షాద్ నగర్ బీజేపీ యువ నాయకులు ప్రశాంత్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



కరీంనగర్‌లో బీజేపీ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ను మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం లభించింది. దేశం మరియు రాష్ట్ర రాజకీయాలపై ఆయన అందించిన విలువైన మార్గదర్శకానికి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. బండి సంజయ్ మద్దతు మాకు ప్రేరణగా నిలిచింది. భవిష్యత్తులో మరింత దృఢంగా ముందుకు సాగేందుకు,ప్రోత్సాహాన్నిస్తుంది. ఆయన సూచనలు, పార్టీ బలోపేతంపై సూచించిన దిశానిర్దేశం మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. ఈ సందర్భంగా, పార్టీ బలోపేతం, బీజేపీ ఆవేశాలు, మరియు రాబోయే రాజకీయ దిశపై ఆయనతో మేము సుదీర్ఘంగా చర్చించాము. యువతలో జాతీయ భావజాలాన్ని పెంపొందించేందుకు చేస్తున్న ఆయన కృషికి మేము మద్దతు ప్రకటిస్తున్నాము.



# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 03 (ప్రజాగొంతుక):

శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్ చెరువు సర్కిళ్లలో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.



# మాజీ మంత్రి చొరవతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించిన నాయకులు

దిల్వార్ గూడా నుండి కోళ్ల పడకల్ వెళ్లే మెయిన్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన నాయకులు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలుసబితా ఇంద్రారెడ్డి చొరవతో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా మహేశ్వరం మండల డవలప్ మెంట్ కొరకై రూ. 50 లక్షలు మంజూరు చేయించడమైనది మాహేశ్వరం మండల ప్రజల తరపున ధన్యవాదాలు,ఈరోజు మాహేశ్వరం మండలం పరిధిలోని దిల్వార్ గూడ గ్రామంలో నిధులు 5 లక్షలతో కోళ్లపడకల్ వెళ్లే మెయిన్ రోడ్డు నుండి దిల్వార్ గూడ గ్రామం వరకు రోడ్డు విస్తరణ పనులు సబితా ఇంద్రారెడ్డి సూచన మేరకు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించిన మాజీ సర్పంచ్ పి.చెంద్రశేఖర్ రెడ్డి

# అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

## ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలోనే రూ.76కోట్లపైగా రుణాలు మాఫీ.

## భవిష్యత్ లోనూ రైతులకు అండగా ఉంటాం: లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్)

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రైతుల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.మహేశ్వరం మండలంలో 3530 రైతులకు రూ.25 కోట్ల 88 లక్షలు, కందుకూరు మండలంలో 5517 మంది రైతులకు 43 కోట్ల 29 లక్షలు, బాలాపూర్ మండలంలో 7 కోట్ల 38 లక్షల రుణాలు మాఫీ అయినట్లు కేఎల్ఆర్ తెలిపారు.ఒక్క మహేశ్వరం నియోజకవర్గంలో అన్నదాతలకు 76.55 కోట్ల రుణాలు మాఫీ చేశామని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. టెక్నికల్ ప్రాబ్లమ్ వల్ల ఇంకా ఏవరికైనా కాకుంటే వివరాలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో అందిస్తే బ్యాంకర్లతో మాట్లాడతామని కిచ్చెన్న హామీ ఇచ్చారు.తొలుత రూ. 55కోట్లకుపైగా రుణామాఫీకి ప్రతిపాదనలు వచ్చినా... ఆధార్ / బ్యాంకు అకౌంట్ కు మధ్య పేర్ల నమోదు తేడాతో వందల మంది రైతుల ఇబ్బందులు గమనించిన రైతుబిడ్డ లక్ష్మారెడ్డి... వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుదృష్టికి అర్హుల లిస్ట్ తీసుకెళ్లారు. వెంటనే అధికారులు, బ్యాంకర్లకు మంత్రివర్యుల సూచనలతో రూ. 20కోట్ల అదనపు రుణాలు మాఫీ జరిగింది. దీంతో అన్నదాతలు కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయ పరంగా నష్టపోయిన రైతులను ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు లక్ష్మారెడ్డి.అప్పుల పాలై రైతన్నను ఆదుకునేందుకు రైతు రుణమాఫీ, భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కు, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.కర్షకులకు భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.



# ఘనంగా బిఆర్ఎస్ యువజన నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

## ఆలేటి ఆటం వరల్డ్ లో అన్నదానం నిర్వహించిన అభిమానులు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి3)




తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు,సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆలేటి ఆటం వరల్డ్ అనాధ ఆశ్రమంలో అనాధలకు మానసిక వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన నాయకులు చింటూ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు మారిపెద్ద శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను అనాథలు మానసిక వికలాంగుల నడుమ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ముందు ముందు మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిరీటి, బాలాజీ, బాచి, అఖిల్, గిరి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

## సాహితి హైస్కూల్ లో ఘనంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి3) సూర్యాపేట :జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ సమీపంలోని సాహితి హైస్కూల్ లో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన గిరి ప్రసాద్, శ్రీనివాస్, అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు అంటే భయపడవద్దని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




# గండీడ్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం బాలురు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఎంతో సంతోషంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెచ్ ఎమ్ గా కుమారి కె వైష్ణవి, ఎంఈఓ గా జి ఐశ్వర్య, డిప్యూటీ ఈవోగా ఎస్ వెంకటేష్, డీఈఓ గా తబస్సుమ్, అడిషనల్ కలెక్టర్ గా త్రిష, కలెక్టర్ గా కావ్య శ్రీ, ఎడ్యుకేషనల్ మినిస్టర్ గా జి సంగీత, వ్యవహరించారు అనంతరం ఉత్తమంగా బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వివరించేవారికి ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్ధన్ గారి చేతి మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి జనార్ధన్ పి మోహన్ రెడ్డి జి శ్రీనివాస్ శాంతయ్య కృష్ణారెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు




# 14 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగుబాటు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం 14 మంది నిషేధిత మావోయిస్టు పార్టీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81 బెటాలియన్141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారని వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని 14 ముంది మావోయిస్టు సభ్యులు లొంగిపోవడం జరిగిందని తెలిపారు.జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఆదీవాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై, పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పదకాలతో లబ్ధి పొందాలని, కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని నిర్ణయించుకుని ఈ రెండు నెలల కాలంలో 44 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి పైన తెలిపిన మావోయిస్ట్ సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోయారని ఎస్పీ తెలిపారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని, లేక స్వయంగా గాని, తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో, జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించాలని ఎస్పి రోహిత్ రాజు విజ్ఞప్తి చేశారు.లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాది, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన అన్నారు.




# మృతుని కుటుంబానికి 10 వేల ఆర్ధిక సహాయం చేసిన యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 03 మార్చి 2025.



నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన మాట్ల స్వామి గారు మృతి చెందగా వారికి గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి తనయుడు యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి గారు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయగా మృతుని కుటుంబానికి అందచేసిన నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,లి ఈ కార్యక్రమంలో మాలోత్ మోహన్,బత్తిలి మహేష్,బేతి భరత్,స్వామి, రవి,దీక్షపతి,కళ్ళపెల్లి రాజేష్,అరుణ్,అరవిందు, రఘు,తదితరులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి  దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు  బామ్మర్ది అల్లాపురపు వంశీ వర్షిత వివాహం నారక్కపేట గ్రామంలో హాజరై ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మీర ధంజా నాయక్.. దుగ్గొండి మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు .. దుగ్గొండి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మాదాసి సాంబయ్య.. నర్సంపేట బ్లాక్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి.. వర్కింగ్ ప్రెసిడెంట్ డాగమ్ శివాజీ.. శివాజీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుసారి రామారావు మండల నాయకులు అజ్మీరా తిరుపతి అమ్మిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మోర్తాల గణేష్ కర్ణాకర్ సుకిన శ్రీనివాస్ బూరాగానే తిరుమల్ రావు సుకిన రాజు యార రాకేష్ కుటుంబ రమేష్....  తదితరులు పాల్గొన్నారు

## సిద్ధార్థ లో పదవ తరగతి
## విద్యార్థుల వీడ్కోలు సమావేశం.




వరంగల్ జిల్లా: చెన్నారావుపేట మండలము ( ప్రజా గొంతుక న్యూస్ ) , 03 మార్చి 2025.చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యార్థ సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి  చదవాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఆదర్శంగా ఉండాలన్నారు. బాల్యం నుండే మంచి అలవాట్లును అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి. మేడి రమేష్ గౌడ్ , దామెర గణేష్ ,వళ్ల వేణు. గూగులోతు బద్రు,,వైనాల రాజు, కళ్యాణ్ , ఆరే రాజు, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ లో
## సత్తా చాటిన చరిత్ మోడల్ స్కూల్ విద్యార్థులు




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల జగిత్యాల డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన యునైటెడ్ డిస్ట్రిక్ట్ తైక్వాండో ఛాంపియన్షిప్ లో కోరుట్ల చరిత్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. చరిత్ మోడల్ స్కూల్ కు చెందిన 06 గురు విద్యార్థులు పోటీల్లో పాల్గొని 01 గోల్డ్, 01 సిల్వర్, 03 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి.సురేష్ తెలిపారు. మొట్టమొదటిసారిగా చరిత్ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో  పాల్గొని ఐదు పథకాలు సాధించడం జరిగిందనీ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ రెఫరీ, నేషనల్ కోచ్, జగిత్యాల డిస్ట్రిక్ట్ తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నావనంది రమేష్ ఈ సందర్భంగా తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన చరిత్ మోడల్ స్కూల్ విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ బి సురేష్, సంధ్య, అధ్యాపక బృందం అభినందించారు.



## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి తో
## జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాడదాం

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ(మార్చి 03):తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు ఏ విధంగా ఏకమై పోరాడారో అదే స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అధ్యక్షుడు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు మేలు కంటే కీడే ఎక్కువగా జరిగిందని అన్నారు.రాష్ట్రవ్యాపితంగా జర్నలిస్టులు సమస్యలపై సమిష్టిగా పోరాటాలకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని,రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా మొదటి సభ్యత్వంను నీల నరేశ్ బాబుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,కార్యదర్శి కొలుపుల వివేకానంద,జిల్లా కార్యదర్శి సత్యనారాయణ,జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు భాస్కర్,పాత్రికేయ మిత్రులు జానకి రాములు,నాసగోని శ్రీనివాస్,చింతకింది కృష్ణమూర్తి, మంగ శంకర్,బొడ్డు రంజిత్,గుండా రాజు,గూడూరు కరుణాకర్,గూడూరు లెనిన్,బొడ్డు పవన్,అశోక్,మంచికట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## అఖిల భారత పద్మశాలి
## మహాసభను విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలం కేంద్రంలోని  పద్మశాలి కులభానులతో కలిసి 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ ఎనిమిదో తెలంగాణ ప్రాంత పద్మశాల సంఘం సభను హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మార్చ్ తొమ్మిది నిర్వహించే  పోస్టులను ఆవిష్కరించారు. పద్మశాలి పెద్దపల్లి జిల్లా అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక ప్రతినిధులతో ముఖాముఖి చర్చ చేనేత కార్మిక సమస్యల పరిష్కారం భవిష్యత్తులో అంశాలపై చర్చడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పద్మశాలి సమస్యల పరిష్కారంపై పద్మశాలీలు అందరూ  అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల రమేష్, బోర్ల సత్యనారాయణ కుమార్, గూడెం వీరేశం, కుసుమ వెంకటేశం, వెంగళ దాస్ రాజమౌళి శ్రీనివాస్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.





## గంగమ్మ ఆలయంలో
## ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ప్రజాగొంతుక (పాపన్నపేటమార్చ్ 3)మండలం పరిధి లోని చిత్రియాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సోమవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.గంగమ్మ దేవాలయం ప్రాంగణంలో బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్బంగా కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధిశెట్టి శ్రీకాంత్,గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకుల శ్రీనివాస్గౌస్,కుమ్మరివిట్టల్,ఆకులశ్రీనివాస్,గౌస్,రఘు,కైరొద్దీన్,భుపాల్,లక్ష్మీనారాయణ,నర్సింలు,శేఖయ్య, ఎండి సలావుద్దీన్ తదితరులు ఉన్నారు.